# ఎన్నికలకు భారీ బందోబస్త్

- *ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి*
- *పోలీసులు, సిబ్బందికి సూచనలు, సలహాలు*
- *జిల్లాలో 1,892మంది భద్రతా సిబ్బంది కేటాయింపు*
- *541 పోలింగ్ కేంద్రాలు, 339 సెంటర్ల లొకేషన్స్*
- *పోలింగ్ కేంద్రాల చుట్టూ మూడంచల భద్రతా వ్యవస్థ*



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



పోలీస్ అధికారులకు సూచనలు, సలహాలు చేస్తున్న ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి



జిల్లాలోని వివిధ ప్రాంతాల పోలింగ్ కేంద్రాలకు బస్సులో వెళ్తున్న ఆర్మ్‌డ్ ఫోర్స్

వనపర్తి టౌన్, నవంబర్ 29: జిల్లావ్యాప్తంగా గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికలు సజావుగా సాగేలా పోలీస్ శాఖ తరపున అన్ని చర్యలు చేపట్టామని ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం చిట్యాల వద్ద ఉన్న మార్కెట్ గోదాం నుంచి ఎన్నికల సామగ్రి తరలింపునకు భారీ బందోబస్త్ ఏర్పాటు చేసి పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఎన్నికలు సజావుగా సాగేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే వనపర్తి జిల్లాకు సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ బలగాలు రెండు కంపెనీల్లో 182మంది, ఉత్తరప్రదేశ్ ఆర్మ్‌డ్ పోలీస్ 7 కంపెనీలకు చెందిన సిబ్బంది 716 మంది వచ్చారని, కర్ణాటక పోలీసులు 450 మంది సిబ్బంది, తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ 3కంపెనీలు 63 మంది సిబ్బంది, సీఐడీ హైదరాబాద్ నుంచి 11, అదేవిధంగా జిల్లా పోలీస్ విభాగంలో 470 మంది మొత్తం 1,892 మంది సిబ్బందితో ఎన్నికల విధులకు కేటాయించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 541 పోలింగ్ కేంద్రాలు, 339 పోలింగ్ లొకేషన్స్ ఉన్నాయని, వీటిలో సాధారణ, సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలుగా విభజించామని, దానికి అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో నిర్వహించే ఎన్నికల్లో ఎటువంటి ఆటంకం కలుగకుండా ప్రత్యేకమైన యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల చుట్టూ మూడంచల భద్రతా వ్యవస్థ పొందుపరిచామని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ, సెంట్రల్ ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లతో గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా మారుమూల గ్రామాలకు ఈవీఎంల తరలింపులో భాగంగా ఎటువంటి ఆటంకం రాకుండా ఆకస్మిక వాహనాల తనిఖీ, బైక్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ప్రత్యేక స్టైకింగ్ ఫోర్స్ 45, స్టైకింగ్ ఫోర్స్ 15 టీమ్‌లుగా విభజించామని, వీటిలో స్పెషల్ స్టైకింగ్ టీంతోపాటు అనుకోని ఘటన సంభవిస్తే దాన్ని ప్రతిఘటించేలా క్విక్ రియాక్షన్ టీంను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే ప్రతిఒక్క టీం తమ స్థానాల్లో విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారన్నారు.

***ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి***

గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని ఓటర్లంతా తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి సూచించారు. ఎవరి ప్రలోభాలు, భయాందోళనకు గురికాకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా మద్యం, డబ్బు, ప్రలోభాలకు గురిచేస్తే వెంటనే సీ విజిల్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



జిల్లాలోని వివిధ ప్రాంతాల పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న ఆర్మ్‌డ్ ఫోర్స్



ఎన్నికల సామగ్రి తరలింపునకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది

## ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో మహిళ మృతి

కడ్తాల్, నవంబర్ 29: ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా మహిళ మృతిచెందిన ఘటన కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ప్రమాదానికి సంబంధించి సీఐ శివప్రసాద్ కథనం ప్రకారం.. మండలంలోని పెద్దవేములోని బావితండాకి చెందిన రమావత్ రాజునాయక్, భార్య సునీత (28)తో కలిసి, బుధవారం ఉదయం వరి ధాన్యం నూర్పిడి కోసం మండల కేంద్రం సమీపంలోని ఓ రైస్ మిల్లుకి వచ్చింది. రైస్‌మిల్లు ఆవరణలోని ఓ ట్రాక్టర్ డ్రైవర్ ఎలాంటి ఇండికేటర్ స్నిగల్ వేయకుండా, అజాగ్రత్తగా ట్రాక్టర్‌ని రివర్స్ తీసే క్రమంలో సునీతను ఢీకొట్టాడు. సునీతకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులు సమాచారమందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద వివరాలను సేకరించారు. మృతురాలు పెద్దవేములోనిబావి తండాలో మహిళ సమాఖ్య గ్రూపులకు వీవోఏగా విధులు నిర్వహిస్తున్నది. మృతురాలికి కుమార్తె అంజలి, కుమారుడు రాంచరణ్ ఉన్నారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# పట్నం నుంచి పల్లెలకు కదిలిన ఓటర్లు

- **హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాల రద్దీ**

కడ్తాల్, నవంబర్ 29: ఓటు వేయడానికి పట్నంలో ఉన్న ఓటర్లు గ్రామాలు, పల్లెలకు కదిలారు. గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాలలో ఉండే వారు సొంత గ్రామాలకు పయనమయ్యారు. దీంతో హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారి వాహనాలతో రద్దీగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతోపాటు, అన్ని సంస్థలకు సెలవు ప్రకటించడంతో కుటుంబ సభ్యులతో కలిసి ఓటర్లు స్వగ్రామాలకు బయల్దేరారు. బస్సులు, కార్లు, ఆటోలు, బైక్‌లతోపాటు అందుబాటులో ఉన్న వాహనాల్లో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకునేందుకు సొంత ఊళ్లకు చేరుకుంటున్నారు.



మండల కేంద్రంలో వాహనాలతో రద్దీగా మారిన హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.

NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794